# ఆమె కౌప్రేరం



ప్రతి వ్యక్తీ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు తన బాధ్యత గుర్తిస్తాడు. అలా గుర్తించనివాడు అసలు మనిషే కాదు.

★ ★ ★

రామ్మూర్తిది మాది పక్క పక్క ఇళ్ళు అదీగాక మేమిద్దరమూ ఒకే స్కూలు ఒకే క్లాసు, ఒకే సెక్షను కనుక ఇద్దరమూ కలసి మెలసి తిరిగేవాళ్ళం కలసి స్కూలు ఎగ్గొట్టేవాళ్ళం కలసి టౌను కెళ్ళి మ్యాట్నీలు చూసేవాళ్ళం. ఎనిమిదవ తరగతి తప్పినందుకు కలసి తన్నులు తిన్నాము. ఆ తర్వాత కలసి కష్టపడి చదివి టెన్త్ ఫస్ట్‌క్లాస్ తెచ్చుకున్నాము ఇద్దరమూ కలసి కాలేజీలో చేరాము ఆ తర్వాత ఉద్యోగాలలో సెటి

సోమయాజుల సోదరుడు

లయిపోయాము

చిన్నప్పట్నుంచీ కలసి మెలసి తిరగడం వల్లో ఏమోగాని, చాలా విషయాల్లో మా ఇద్దరి అభిప్రాయాలూ ఒకటే అయితే రామ్మూర్తి నాకంటే ఒక విషయంలో గొప్పవాడు రామ్మూర్తికి మితిమీరిన పరోపకారబుద్ధి ఉంది. నాలో అది లేదు. అలాగని నేనేమంత స్వార్థపరుణ్ణి కాను. కాకుంటే రామ్మూర్తికి ఉన్నంత పరోపకార బుద్ధి నాలో లేదు అయితే రామ్మూర్తికంటే నేనొక విషయంలో గొప్పవాణ్ణి వాడికి పరోపకారం తప్ప, తన సంసారాన్ని గురించి ఏం పట్టదు కాని నేను మాత్రం అలా కాదు. సాధ్యమయినంత వరకూ నా సంసార బాధ్యతలని నేను నిర్వహిస్తున్నాను నిజానికి ఇందులో గొప్పతనం ఏమీ లేదు. ఒక భార్యకు భర్తగా, పిల్లలకు తండ్రిగా ఆ మాత్రం సంసార బాధ్యతల్ని నిర్వర్తించడం, మగవాడి కనీస ధర్మం ఈ బాధ్యతనే రామ్మూర్తి విస్మరిస్తున్నాడు అందుచేత రామ్మూర్తితో పోలిస్తే ఈ విషయంలో నేను రామ్మూర్తికంటే గొప్పవాణ్ణి.

ఎదుటివారికి ఉపకారం చెయ్యాలనే తపనలో రామ్మూర్తి తన సంసారాన్ని గురించి పట్టించుకోకపోవడం నాకు బాధ కలిగించే విషయం ఎందుకంటే- చిన్నప్పట్నుంచీ రామ్మూర్తిని ఎరుగుదును కనుక మా యింటికి పెద్దవాడిగా మా పెదనాన్న కూతురు సుమిత్రను రామ్మూర్తికి కట్టబెట్టి మా స్నేహాన్ని బంధుత్వంగా మార్చుకున్నాను. అయినా బంధుత్వం కంటే స్నేహం గొప్పదని నమ్మేవాళ్ళం కనుక మేమిద్దరం స్నేహితులుగానే మిగిలిపోయేము పెళ్ళైతే భార్య మోజులో పడి, సంసార బాధ్యతలకు వాడే అలవాటు పడతాడని అనుకొన్నానుగానీ, పరిస్థితిలా ఉంటుందనుకోలేదు అనవసరంగా సుమిత్ర గొంతు కోసానేమోనని ఇప్పుడనిపిస్తోంది ఆ ఆలోచనతోనే నాలో అంతరంగ మథనం ఆరంభమయ్యింది కూడా

ఏ స్త్రీ అయినా కోరుకునేది చక్కని సంసారాన్ని, దాన్ని నడపగల యోగ్యుడైన భర్తని రామ్మూర్తి మనిషిగా యోగ్యుడే అందులో ఏమీ సందేహం లేదు కానీ ఏమైనా అడిగితే టైమ్ లేదనేవాడు వాడి తరపు నుంచి చూస్తే, వాడు చెప్పిందీ నిజమేననిపిస్తుంది ఉదయం ఆరు గంటలకి లేవడంతో వాడి దినచర్య ప్రారంభమవుతుంది ఏడోగంటకల్లా స్నానం చేసి కారియర్ పట్టుకుని ఆఫీస్‌కి వెళ్ళిపోతాడు (వాడు ఇవాళ చెయ్యవలసిన ఉపకారాలు నిన్ననే ఒప్పుకుని ఇంటికి వస్తాడని, సుమిత్ర నా దగ్గర వాపోతూ ఉంటుంది). ఆ తర్వాత మళ్ళీ రాత్రి ఎప్పుడో పది గంటలకు రొప్పుతూ సైకిల్ తొక్కుకుంటూ వస్తాడు. మొదట్లో సుమిత్ర వాడికోసం ఎదురుచూసేది. కాని రాను రానూ భర్త పద్ధతి అర్థం చేసుకుని, ఆ అలవాటు మానుకుంది. మా సుమిత్ర సీత, సావిత్రి లాంటి పతివ్రతలకు ప్రతీక భర్తను ఏనాడు ఇదేమని ప్రశ్నించేదు కాదు. ఏనాడూ భర్త మాట జవదాటేది కాదు. అతడు తెచ్చిన జీతంతోనే గుట్టుగా సంసారాన్ని నెట్టుకొచ్చేది. రామ్మూర్తి వంతు బాధ్యతలు- బజారుకి వెళ్ళి సరుకులు తేవడం, పిల్లల్ని స్కూలుకి దిగపెట్టడం- వంటివి కూడా తనే నిర్వహించేది. కానీ నాకెందుకో అవన్నీ రామ్మూర్తి చేస్తేనే బాగుంటుందనిపించేది. కొత్తలో మా సుమిత్ర అవన్నీ చేయడం చూడలేక, ఆఫీసు నుంచి వచ్చాక ఓమారు సుమిత్ర దగ్గరకు వెళ్ళి కావలసినవన్నీ అడిగి తెచ్చేవాణ్ణి. పాపం సుమిత్ర అటు ఇంటి పనులు, ఇటు బయటపనులూ, పిల్లలకు కావలసినవన్నీ అమర్చడం వీటిలోపడి, భర్త గురించిన చింతను మర్చిపోవడానికి ప్రయత్నించేది.

నాకు ఇదంతా చూస్తుంటే సుమిత్ర మనసునీ, అవస్థనీ అర్థం చేసుకోలేని రామ్మూర్తి మీద పీకల్దాకా కోపం వచ్చేది. చాలాసార్లు వాడికి బ్రెయిన్ వాష్ చెయ్యాలని ప్రయత్నిస్తే "ఆ విషయం తప్ప ఇంకేమైనా మాట్లాడు శేషూ" అని నా నోటికి తాళం వేసేవాడు

కాని నిన్న రాత్రి జరిగిందేమిటి? రామ్మూర్తి నిన్న రాత్రి ఇంటికి రాలేదు. వాడి ఆఖరి కూతురు ఏణ్ణర్థం పసిగుడ్డుకి వొళ్ళు తెలియని సుస్తీ చేసింది. సుమిత్ర గుడ్ల నీరు కుక్కుకుంటూ వచ్చి విషయం చెప్తే, నేనే డాక్టర్‌ని పిలిచి, పరీక్షలు చేయించి, సమిత్రకు సాయం ఉన్నాను ఎప్పుడో తెల్ల వారాక రామ్మూర్తి వచ్చి యధావిధిగానే కాలకృత్యాలు తీర్చుకుని బయలుదేరబోతుండగా, "రాత్రి రాలేదేం?" అని అడిగింది సుమిత్ర.

"అదా! నిన్న మా కొలీగ్ ఫాదర్‌కి సీరియస్ చేసింది వాడు కేంప్‌లో ఉన్నాడు. నేను వెళ్ళి ఆ ముసలాయన్ని దగ్గరుండి హాస్పిటల్లో జాయిన్ చేసి, రాత్రంతా సాయం పడుకున్నాను. మనిషన్నాక ఆ మాత్రం సాయం చెయ్యాలి కద సుమిత్రా!" ఎంతో శాంతంగా చెప్పాడు రామ్మూర్తి అంతకంటే శాంతంగా విని

ఆంధ్ర సచిత్ర వారపత్రిక



## వినాయక చవితి సంచిక

ఎప్పటివలె యీ సంవత్సరం వినాయక చవితి సంచిక కూడా ఆంధ్ర సచిత్ర వార పత్రిక జన్మ దిన సంచికగా వెలువడుతుంది ! రచయితలు, చిత్రకారులు ప్రత్యేక రచనలను వినాయక చవితి సంచిక, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం అన్న చిరునామాకి పోస్టు చేయాలి కార్టూనిస్టులు "విఘ్నేశ్వరు"ని మీద వ్యంగ్య చిత్రాలు పంపనక్కరలేదు వ్యాసకర్తలు హాస్య రచనలు పంపినట్లే కార్టూనిస్టులు కూడా యితర అంశాలపై కడుపుబ్బ నవ్వించే కార్టూన్‌లు పంపడం మంచిది.

\- ఎడిటర్

## ఇదేమి శిక్ష?

డెబ్రాఏన్ ఫార్‌స్టర్ అనే ఒక తల్లికి- తన పిల్లలిద్దర్ని దిక్కుమాలిన వాళ్ళుగా వదిలి పెట్టి పోయినందుకు అమెరికాలో ఒక జడ్జి "జీవితాంతం బిడ్డల్ని కనకుండా- బర్త్ కంట్రోలు" పాటిస్తూ వుండు అని శిక్ష వేశాడు. ఆమె తన రెండేళ్ల కొడుకుని- ఆరుమాసాల బాబునీ- మండుటెండా కాలంలో ఒక గాలీ వెల్తురూ చొరని యింట్లో వదిలిపోయింది. వాళ్లని పెంచడం తనకో సమస్య అయిపోయినందువల్ల వదిలిపోయానని కోర్టులో ఆమె వాదించింది. చంటి పిల్లల్ని దయారహితంగా వదిలిపోయిన నేరానికి నీకింక జన్మలో తల్లి అయ్యే హక్కు లేదని న్యాయమూర్తి శిక్ష వేశాడు- రోజూ పోలీసుస్టేషన్‌లో తాను "గర్భ నిరోధక సూత్రాలు" పాటిస్తున్నానంటూ సంతకం చేయాలిట ఆ అమ్మాయి.



ఊరుకుంది సుమిత్ర.

రామ్మూర్తి ప్రవర్తనకు అవాక్కయిపోయాను నేను

'ఎలాగైనా వీణ్ణి మార్చాలి. లేకపోతే వీడు జీవితాంతం ఇలాగే ఉండిపోతాడు' స్థిరంగా నిర్ణయించుకున్నాను నేను

* * *

ఒక స్థిర నిశ్చయంతో ఆ సాయంత్రం రామ్మూర్తి ఆఫీస్‌కి వెళ్ళాను నేను వెళ్ళే సరికి, రామ్మూర్తి ఒక్కడే ఉన్నాడు. వాడి ముందు దొంతెడు ఫైల్స్

"రామ్మూర్తీ" అన్న నా పిలుపుకి తలెత్తి చూసి "నువ్వా శేషూ! రా కూర్చో!" అంటూ కుర్చీ చూపించి మళ్ళీ ఫైల్లో తల దూర్చాడు.

"ఆఫీసులో నువ్వొక్కడివే ఉన్నావే మిటి?"

"అయిదు దాటిపోయిందిగా అందరూ వెళ్ళిపోయారు. ఇదిగో, ఈ పని అయిపోతే నేను కూడా ఇంటికి వెళ్దామనుకుంటున్నాను." రోజూ ఆరోగంటకి ఇంటికి వెళ్ళేవాడిలా చెప్పాడు.


"ఈ పని రేపు చేసుకోవచ్చు కదా! ఇంటి దగ్గర సుమిత్ర నీకోసం ఎదురు చూస్తోంది."

"ఎందుకనీ!" ఆతృతగా అడిగాడు

"ఏం లేదు ఊరికినే."

"ఓస్! అంతే కదా! ఈ ఫైల్స్ రేపటికల్లా పుటప్ చెయ్యాలి అయినా ఇది నా పని కాదు. మా కొలీగ్ పని వాళ్ళావిడకి ఈ రోజు డెలివరీట ఈ వర్క్ కాస్త చేసిపెట్టమని చెప్పాడు" అంటూనే ప్యూన్‌ని కేకేసి టీలు తీసుకు రమ్మని పురమాయించాడు

"మరి రోజూ ఆఫీసు నుండి లేట్‌గా వస్తుంటావేం?" అడిగాను. ఇలా అడుగుతుంటే ఎందుకోగాని నాకే సిగ్గనిపించింది రామ్మూర్తి ఏదో నేరం చేసినట్లు అతడ్ని నేనిలా ప్రశ్నించడం- నిజంగా ఒక్క క్షణం రామ్మూర్తి మీద జాలేసింది




"రోజూ హెవీ వర్కు ఉంటుందిరా స్టాఫ్ తక్కువ పని ఎక్కువ. ట్రాన్స్‌ఫర్లయి రావలసిన వాళ్ళు చాలా మంది న్నారు వాళ్ళంతా వస్తే నాకు కొంత రిలీఫ్ నీకు తెలుసు కదా! చాలా గవర్నమెంటు ఆఫీసులలో ఉండే సమస్యే ఇది." ప్యూన్ తెచ్చిన టీని ఫ్లాస్క్‌లోంచి కప్పుల్లోకి వంచుతూ చెప్పాడు

"ఎంతమంది వచ్చినా నీకు రిలీఫ్ ఉండదురా నీ పని అయిపోయినా నీ చుట్టూ ఉన్నవాళ్ళ పని కూడా నీకు అప్పగించి పోయిగా ఇళ్ళకు వెళ్లిపోతారు. నువ్వు మాత్రం వాళ్ళ కాకమ్మ కథలు నమ్మి, అందరి పనులూ చేస్తూ ఉండిపోతావు ఒకరికి సహాయం చెయ్యాలనుకోవడం తప్పు కాదు నీ సహాయాన్ని ఎదుటివాళ్ళు గుర్తించగలిగినప్పుడే దానికి ఓ అర్థం, పరమార్థం ఉంటుంది"

ఈ మాటలు నా గొంతుదాటి బయటకు రాలేదు. టీకప్పు టేబుల్ మీద పెట్టి "ఇతరులకి సహాయపడే ముందు నీ గురించి కూడా కాస్త ఆలోచించరా మూర్తీ! నా భార్యకి డెలివరీ అంటూ మీ కొలీగ్ వెళ్ళిపోయాడు నీకూ భార్యా, పిల్లలూ ఉన్నారు వాళ్ళని గురించి ఒక్కసారి ఆలోచించు నీ పిల్లలు పెద్దవాళ్ళు అవుతున్నారు వాళ్ళని సక్రమంగా పెంచడానికి నీ భార్యకు నీ సహాయం కూడా కావాలి కనుక నీ బాధ్యతను గుర్తించి మసలుకో. నువ్వు చేస్తున్నది తప్పని నేనను కానీ నీకున్న సమయంలో కొంత భాగాన్ని నీ భార్యా పిల్లలకు కేటాయించు మరి నే వస్తాను" అంటూ బయటకి వచ్చేసాను.

వాడితో ఎన్నో చెప్పాలని అనుకుంటాను. వాడిలో మార్పు తీసుకురావాలని ఎంతగానో అనుకుంటాను. కానీ వాడి

ముఖం చూసి ఏమీ అనలేకపోతున్నాను అది నా బలహీనత

అసలీ సమస్య ఎంత సున్నితమయిందో, అంత జటిలమయినదికూడా సుమిత్ర భర్తతో నోరు తెరచి ఒక్కమాట చెప్తే వాడు మారవచ్చునేమో! కాని తను చెప్పదు వాడితో కాస్త సూటిగా చెప్దామంటే నాకు గొంతు పెగలదు వాడంతట వాడికి తట్టదు కనుక ఇది ఇలా కొనసాగుతూ ఉంటుంది సుమిత్రకు అన్యాయం చేసానేమోనన్న ఫీలింగ్ నన్ను దహించివేస్తూ ఉంటుంది ఎంత చిత్రం! చూసేవారికి ఇది ఒక సమస్యలా కనిపించదు దాన్ని అనుభవించేవారికే తెలుస్తుంది ఒక సంసారం అస్తవ్యస్తమవ్వడానికి, మగవాడు వ్యసనపరుడే కానక్కరలేదు యోగ్యుడైనప్పటికీ, బాధ్యతారహితంగా ప్రవర్తించేవాడయినా చాలు ఇక ఆ భార్యకు మనస్తాపమే. ఇలా ఆలోచిస్తున్నకొద్దీ నా బుర్ర వేడెక్కిపోతోంది.

నేను ఆలోచిస్తూ మా వీధి మొదలుకి వచ్చేసరికి, రోజూలాగే ఒక డాబాయింట్లోంచి ఏడుపులు, కేకలు వినిపించాయి ఆ డాబాయింట్లో ఒక గదిలో భార్యభర్తా అద్దెకుంటున్నారు ఆ భర్త రోజూ తాగివచ్చి, భార్యను విచక్షణారహితంగా హింసిస్తుంటాడు. ఇరుగుపొరుగువారికి అదొక వినోదమే అయ్యింది. తరచిచూస్తే ఆ సంసారానికీ, రామ్మూర్తి సంసారానికీ పెద్ద తేడాయేం కనిపించలేదు నాకు

* * * *

"నువ్వు చెప్పింది నిజమా?" విస్మయంగా అడిగాను నేను

"అవున్నాన్నా! నిజం రామ్మూర్తి మామయ్య ఏదో ప్యాకెట్ పట్టుకుని ఇంటికి వెళుతుండగా చూసాను" చెప్పాడు పెద్దబ్బాయి కిరణ్

"అలాగా!! అయితే నేను మామయ్య ఇంటికి ఎళ్లొస్తాను. అమ్మకి చెప్పు" అని చెప్పి, చెప్పులేసుకుని పక్కయింట్లోకి దారితీసాను

నాకు చాలా సంతోషంగా ఉంది ఇన్నాళ్ళుగా, ఇంతమంది చెప్పినా మారని రామ్మూర్తి ఇవాల్టికి మారాడు ఎలాగయితేనేం తన బాధ్యతను గుర్తించాడు

ఎలాజరిగిందిది?

సుమిత్ర చెప్పిందా?

లేక నా మాటలు వాడిమీద ప్రభావం చూపెట్టాయా?

నేను ఇంట్లోకి వెళ్లేసరికి "నాన్నా! శేషు అంకుల్ వచ్చారు." హోమ్‌వర్క్ చేసుకుంటున్న రామ్మూర్తి రెండోకొడుకు కేకేసాడు ఆ పసివాడి ముఖంలో ఇటీవలి కాలంలో నేనంత సంతోషాన్ని చూడలేదు

నవ్వుకుంటూ లోపలికి వెళ్ళాను

రామ్మూర్తి వంటింట్లో కూర్చున్నాడు సుమిత్ర వేయిస్తున్న ఉల్లిపకోడీలు రుచిచూస్తున్నాడు వాడు ఏదో చెప్తుంటే సుమిత్ర ముసి ముసిగా నవ్వుతోంది ఆ దృశ్యం నాకెంత నచ్చిందంటే, వాళ్ల ఏకాంతాన్ని భంగపర్చడం ఇష్టంలేక, తిరిగి వెళ్ళిపోదామా అనుకున్నాను. కాని అప్పటికే రామ్మూర్తి నన్ను చూడనేచూసాడు గోడకాన్చివున్న పీట వాలుస్తూ "రారా శేషూ! సుమిత్రా. మీ అన్నయ్యొచ్చాడోయ్" అంటూ చెప్పాడు నేను వెళ్లి రామ్మూర్తి పక్కనే కూర్చున్నాను "ఏమిటో అన్నయ్యా ఈ మధ్య మా యింట్లోకి రావడంమానేసావ్?" పకోడీలు ప్లేట్లో పెట్టి నాకు అందిస్తూ అంది సుమిత్ర.

సుమిత్ర కళ్లలో ఆనందంతో కూడిన మెరుపుని నేను స్పష్టంగా గమనించాను.. చాలాసేపు అక్కడే కూర్చుండిపోయాను సుమిత్రనూ, రామ్మూర్తిని అలా చూస్తూంటే సంతోషంతో నా హృదయం ఉప్పొంగిపోయింది.

"అలా మార్కెట్టుకి వెళ్లొద్దామా శేషూ" బట్టలేసుకుంటూ అడిగాడు రామ్మూర్తి

"పద, నాక్కూడా బజార్లో పనుంది"

సంచీ తీసుకుని బజారుకి బయలుదేరాం

సంభాషణ ఎలా ప్రారంభించాలా అని నేను ఆలోచిస్తుండగా రామ్మూర్తే అన్నాడు


"నేను మారడం మీ అందరికీ ఆశ్చర్యంగా ఉంది కదూ"

"అవును"

"నేను ఇలా హటాత్తుగా మారడానికి కొన్ని కారణాలున్నాయి ముందుగా నీ కొక విషయం చెప్పాలి మన వీధి మొదట్లో ఒక డాబా యిల్లుంది, అందులో అద్దెకుంటున్న భార్యాభర్తల సంగతి నీకు తెలుసు కదా!"

ఇదంతా ఎందుకు చెబుతున్నాడో నాకు అర్థం కాలేదు

## చేజారిన క్షణం



ఇసుకలో నీటిని జార్చి
ఇంకి పోయాక
నీటి కోసం
మనిషి అన్వేషణ!
ఆకశాన పూసిన ఇంద్ర ధనస్సు
మాసిపోయాక
ఇంద్ర ధనస్సు కోసం
మనిషి అన్వేషణ!
వెలుగువ కొవ్వొత్తి వెలిగించి
నిశ్శేషమైన
కొవ్వొత్తి కోసం
మనిషి అన్వేషణ!
వర్తమానంలో
చేజారిన క్షణాలు
భవిష్యత్తుకు
భూతకాలం చెప్పే
గుణపాఠాలు!

-అడిగోపుల వెంకటరత్నమ్

"అఁ, వాళ్ల సంగతి వీధిలో ఉన్న అందరికీ తెలుసు"

"రోజూ భర్త తాగి భార్యను హింసిస్తూంటే అవిడ ఏడుస్తూండేదికదా! నిన్నొక విచిత్రం జరిగింది ఎప్పటిలాగే నేను ఆలశ్యంగా ఇంటికి వస్తుంటే ఆ ఛంట్లో గొడవ జరుగుతుంది అయితే రోజు జరిగేదానికి నిన్న పూర్తిగా భిన్నం ఆ భార్య నిన్న అతడి మీద తిరగబడింది

దానితో అతడు తోక ముడిచాడు అప్పుడు నాకు అనిపించింది అతడు తాగి వచ్చి భార్యను హింసిస్తే, ఆ ఇల్లాలు ఓర్చుకున్నాన్నాళ్ళు ఓర్చుకొని ఒక్కసారి తిరగబడింది మరి నేను చేస్తున్నదేమిటి? నా ప్రవర్తనతో సుమిత్రను మానసికంగా హింస్తున్నాను కదు! సుమిత్ర ఎంత ఓర్చుగలదయితే మాత్రము, తన ఓర్పుకి కూడా అంతురంటుంది కదా! ఏదో ఒకనాడు సుమిత్ర కూడా అలానే తిరగబడితే మా సంసారం బజారున పడుతుంది. వాళ్ళ సంసారంలాగే అందరికి వినోదం అయిపో తుంది."

సరిగ్గా ఈ పాయింట్ నుంచే నా ఆలోచన ప్రారంభమయింది. ఆలోచించే కొద్ది నా జీవితంలో ఎంత ఆనందాన్ని కోల్పోయానో అర్థమవసాగింది. పెళ్లి అయిన నాటినుంచి ఈనాటివరకు, హాయిగా భార్య పిల్లలతో గడపవలసిన సాయంత్రాలన్ని, ఎవరుకోసమే వృద్దా చేసాను ఈ విషయంలో నేను ఎందుకు ఇలా ప్రవర్తించానో నాకే తెలియదు

నాలో మార్పుకు ఇదొక కారణం

ఇక ఇంకో కారణం చెప్తా విను ఒకరికి సాయపడాలన్న తపనలో నేను వేరొక వైపు నుంచి ఎంత లోతుగా మునిగి పోయానో ఇన్నాళ్లుగా గ్రహించలేకపోయాను. నేను మారి పోవాలని నిర్ణయించుకొని, నాకొక కొలీగ్ అప్పగించిన పనిని మరొక కొలీగ్‌కు అప్పజెప్పి, ఇవాళ్ల తొందరగా ఇంటికి వచ్చేద్దామనుకున్నాను కాని అతడు "అయ్యో! నాకు వీలుపడదండి. నేను తొందరగా ఇంటికి వెళ్లాలి" అన్నాడు.

మా సెక్షన్ క్లర్క్ తన పని నాకు అప్పగించబోతే "నేను ఇవాళ అర్జెంటుగా ఇంటికి వెళ్ళాల"ని చెప్పాను. అతడు నన్నొక వింత జంతువును చూసినట్టు చూసాడు.

మా హెడ్ క్లర్క్ దగ్గరకు వెళ్లి "ఈ రోజు కాస్త వేగంగా వెళ్లాలి నేను ఈ బిల్సు ఇంకెవరి చేతనైనా ప్రిపేర్ చేయించండి" అని చెప్పాను నేను

"సారీ మిస్టర్ మూర్తి ఇవాళ స్టాఫ్ అంతా ఎక్స్‌క్యూజ్ అని ముందే వెళ్లిపోతున్నారు." అని తప్పించుకున్నాడతను.

నాకు ఒకటి అర్థమయిపోయింది ఇన్నాళ్లు నా సహాయాన్ని పొందిన వీళ్ళంతా, నేను సహాయాన్నాసిస్తే తప్పించుకో చూసారు వీళ్ళ కోసమా నేను భార్య పిల్లలని విస్మరించి హార్నిశలు కష్టపడింది!


అందుకే నా మనస్సు విరిగిపోయిందిరా శేషు! నీవు చెప్పినట్లు మనం చేసిన సహాయం ఇతరులు గుర్తించినప్పుడే దానికీ సార్థకత ఏర్పడుతుంది ఆ మాట అక్షరాల నిజం ఇన్నాళ్లు ఈ మనుష్యుల నైజం తెలుసుకోలేకపోయాను ఇప్పటికి నా చూట్టు వున్నవారు సంగతి తెలిసింది నా బాధ్యత తెలిసింది" అని ఆవేశంగా చెబుతున్న రామమూర్తి భుజం మీద అనునయంగా చేయివేసి "కంట్రోల్ యువర్ సెల్ఫ్," చెప్పాను నేను నాకు చాలా ఆనందంగా వున్నది ఒక్కరికి ఇచ్చిన సలహా సత్ఫలితాన్ని ఇస్తే ఎంతో సంతోషంగా వుంటుంది. లేకుంటే పశ్చాత్తాపం దహించేస్తుంది ఆ త్రాగుబోతు భర్తకి ఎదురు తిరగమని అతడి భార్యకు సలహా ఇచ్చింది నేనే

ఆ తరువాత ఆ డాబా ఇంటిలో ఎపుడు గొడవ జరుగలేదు నేనిచ్చిన సలహా వల్ల.

"ఆమె కాపురం" కుదుటపడింది
రామమూర్తిలో మార్పు వచ్చింది.
సుమిత్ర సంసారం బాగుపడింది
నాలో అంతర్మథనం తగ్గింది. ●

## సాహితీ పజిల్ గెల్చుకోండి రు.200/-

## గళ్ళ నుడి కట్టు -16



**ఆంధ్రసచిత్రవారపత్రిక**

పంపిన వారిపేరు . . . . .

పూర్తి చిరునామా . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . పిన్. . . . . . .